ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 26-11-2025 సంపుటి : 1 సంచిక :160 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భగ్గుమన్న ఆఫ్ఘన్ - పాక్ సరిహద్దు.. డ్రోన్ దాడుల్లో 10 మంది మృతి

మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు

మృతుల్లో 9 మంది చిన్నారులు

ఇరు దేశాల మధ్య

మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు



ఆఫ్ఘనిస్థాన్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో మళ్లీ యుద్ధ వాతావరణం నెలకొంది. ఆఫ్ఘన్ వాణిజ్యమంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజజ్ ప్రస్తుతం భారత పర్యటనలో మిగతా 2లో

## నెతన్యాహు భారత పర్యటన రద్దు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్

నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది.

ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది.




ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన రద్దైంది. ఇటీవల జరిగిన ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల నేపథ్యంలో భద్రతా కారణాల రీత్యా నెతన్యాహు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. నెతన్యాహు భారత్ పర్యటన రద్దవడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మిగతా 2లో

## జాప్యం జరిగితే అధికారులదే బాధ్యత



- చెల్లింపుల విషయంలో ధాన్యం రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామన్న మంత్రి నాదెండ్ల మనోహర్
- తేమ శాతం 17 దాటినా ధాన్యం కొనాలని మిల్లర్లకు సూచన

ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ధాన్యం కొనుగోలు చేసిన మిగతా 2లో

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ...

# బాధ్యతల గురించి ఆలోచించరు

డిసెంబరు 6 నుంచి అమెరికాలో నారా లోకేశ్ పర్యటన

విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం

మంగళగిరి తన కుటుంబంలా మారిపోయింది

ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం

డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం

వివిధ నగరాల్లో పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యే అవకాశం

"నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్.

మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేశ్

హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచన

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య మెరుగైన భోజనం అందించేందుకు కృషి

డిసెంబర్ మొదటి వారంలో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన

రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అందరూ మాట్లాడతారని, కానీ బాధ్యతల గురించి ఆలోచించరని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

మంగళగిరిలోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మ, రేపు జరగనున్న స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ మేరకు విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను ఉండవల్లిలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు.

మంగళగిరి బీఆర్ నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ, పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ గౌరవాన్ని దక్కించుకుంది.



"నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యువశక్తి ప్రాధాన్యత గురించి తరచూ చెబుతుంటారు.

మంగళగిరిలోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మ, రేపు జరగనున్న స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన

రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అందరూ మాట్లాడతారని, కానీ బాధ్యతల గురించి ఆలోచించరని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను ఉండవల్లిలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు.మంగళగిరి బీఆర్ నగర్‌లోని మిగతా 2లో

## 'పరకామణి కేసులో నన్ను ఇరికించాలనే దుష్టచతుష్టయం ప్రయత్నం'

తిరుమల పరకామణి చోరీ కేసులో భూమనకు సీఐడీ నోటీసులు

నేడు సాయంత్రం 4 గంటలకు విచారణకు రావాలని ఆదేశం

హైకోర్టు ఆదేశాలతో కేసు దర్యాప్తును వేగవంతం చేసిన అధికారులు

పరకామణి చోరీ కేసులో సిట్ విచారణకు హాజరైన భూమన

తనపై దుష్టచతుష్టయం కుట్ర పన్నుతోందని మండిపాటు

లోకేశ్, బీఆర్ నాయుడు ఒత్తిడి వల్లే విచారణకు పిలిచారని ఆరోపణ



పరకామణి చోరీ కేసులో నోటీసులు అందుకున్న వైఎస్సార్‌సీపీ కీలక నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం సిట్ విచారణకు హాజరయ్యారు. అయితే.. అదికారుల ముందుకు వెళ్లే ముందు ఆయన మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాకు ఈ కేసుకు భూమికి, నక్షత్ర మండలానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. నన్ను ఈ కేసులో ఇరికించాలని దుష్టచతుష్టయం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. నారా లోకేష్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, మిగతా 2లో

## 'తప్పు చేశారు కాబట్టే కేసుల్ని వెనక్కి తీసుకుంటున్నారు'



- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం కొనసాగించి ఉంటే రైతులకు మంచి జరిగేదన్నారు పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.
- ఇప్పుడు ఆ వ్యవస్థలు లేకనే తుపాన్ కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు.
- "వైఎస్సార్‌సీపీ హయాంలో రైతుల సంక్షేమంపై వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం కొనసాగించి ఉంటే రైతులకు మిగతా 2లో

## మన సంస్కృతి, నాగరికత..

# దేశానికి పునాది వంటివి

మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదాం

మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు.



అమరావతి: మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మిగతా 2లో

## పంటలను సురక్షిత

# ప్రాంతాలకు తరలించాలి

రైతులు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి అచ్చెన్నాయుడు

దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం

48 గంటల్లో తుపానుగా మారే అవకాశం

తుఫాను ముప్పు నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.



తుఫాను ముప్పు నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మిగతా 2లో

## సభ్యతా, సంస్కారాలు లేకుండా విమర్శలు చేయడం వ్యక్తిత్వాన్ని దిగజార్చుకోవడమే




- సభ్యతా సంస్కారాలు మరిచి తన పై నిరాధార, ఆరోపణలు, విమర్శలకు దిగడం తన వ్యక్తిత్వాన్ని దిగజార్చు కోవడమేనని, రుజువులు ఉంటే బహిర్గతం చేయాలనీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సవాల్ విసిరారు.
- తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసీఆర్ కుమార్తెగా ఎత్తుకున్న ఆడబిడ్డ హంగులు, ఆర్భాటాల కోసం ఉద్యమనేతల తలపై నిరాధార ఆరోపణలు విమర్శలు చేయడం ఎంతవరకు సబబన్నారు.

సభ్యతా సంస్కారాలు మరిచి తన పై నిరాధార, ఆరోపణలు, విమర్శలకు దిగడం తన వ్యక్తిత్వాన్ని మిగతా 2లో

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే సమాధానం కూడా

# వారినే అడగాలి కదా?

ఎక్కడికక్కడ నిలదీస్తాం.. ఎంపీలకు కేటీఆర్ హెచ్చరిక

చార్జీల పెంపుపై మా గళాన్ని విప్పుతాం

రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సమస్య వస్తే వారినే అడగాలి కదా అని ఓ నెటిజన్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.

తెలంగాణలో గత అక్టోబర్‌లో ఆర్టీసీ సంస్థ బస్సు చార్జీలను పెంచిన సంగతి తెలిసిందే.

అప్పటి నుంచి చార్జీల పెంపుపై ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి

పెరిగిన బస్సు చార్జీల ధరలపై ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా నిలదీయాలని ఎక్స్ వేదికగా ఓ నెటిజన్ విజ్ఞప్తి చేశారు.

పటాన్‌చెరు నుంచి డీఎల్ఎఫ్ వరకు మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సు చార్జీ గతంలో రూ.30 ఉంటే ఇప్పుడు రూ.45 కు పెంచారు.

ఒక్కసారిగా రూ.15 పెరగడంతో రోజూ ప్రయాణించే వారికి తీవ్ర భారం అవుతోంది.



కొందరు బస్సు చార్జీల పెంపు భారీగా ఉందని విమర్శిస్తుంటే మరి కొందరు కాంగ్రెస్ కు ఓటు వేసి బీఆర్ఎస్‌ను ప్రశ్నించమనడం ఏమిటని కామెంట్స్ చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్ల అంశంతోపాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేస్తున్నదని.. ఆ పార్టీని ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సమస్య వస్తే వారినే అడగాలి కదా అని ఓ నెటిజన్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.తెలంగాణలో మిగతా 2లో

## తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో పటిష్ఠమైన వృద్ధి




- తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం పటిష్ఠమైన వృద్ధితో ముందుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు.
- లైఫ్‌సైన్సెస్ రంగంలో ప్రపంచ అగ్రగామి సంస్థ థర్మోఫిషర్ సైంటిఫిక్, ప్రభుత్వ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేసిన రెండు బయోప్రాసెస్ డిజైన్ సెంటర్ల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం పటిష్ఠమైన వృద్ధితో ముందుకెళ్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మిగతా 2లో

# అమరావతి జిల్లా కేంద్రం ఏమైంది

- నేటికీ అమరావతి లో రెవెన్యూ డివిజన్ లేదు
- ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని గా అమరావతి 11 సంవత్సరాల క్రితం ఏర్పాటైన రెవెన్యూ డివిజన్ లేదు
- రాజధాని రైతులు మహిళలు ప్రజలు అవసరాలకు గుంటూరుకు, అమరావతి టెంపుల్ టౌన్ రైతులు ప్రజలు నరసరావుపేటకు వెళ్తున్నారు
- ప్రభుత్వం తక్షణం అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి
- డాక్టర్ జాస్తి వీరాంజనేయులు
- అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు



**గాయత్రి వార్తలు**

ఈ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు మీడియాలో తెలిసినది మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం కానీ ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించకపోవడం బాధాకరం ఈ విషయం పైన స్పష్టత ఇవ్వవలసిందిగా ప్రభుత్వానికి అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు మంత్రుల కమిటీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని గతంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు అమరావతి ప్రాంత ప్రజలు రెవెన్యూ డివిజన్ పైన కొత్త జిల్లా కేంద్రం గా అమరావతిని చేయాలని ప్రజలు రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని ఈ సందర్భంగా తెలిపారు కానీ నేడు జాబితాలో అమరావతిని కొత్త జిల్లా కేంద్రంగా గాని రెవెన్యూ డివిజన్ గా గాని ప్రకటించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే అమరావతి టెంపుల్ టౌన్ ప్రజలు తుళ్లూరు ప్రాంత ప్రజలు రాజధాని రైతులు ఏ పనులు కావాలన్నా పల్నాడు జిల్లా నరసరావుపేటకు గుంటూరు కు వెళ్లవలసి వస్తూ ఉన్నది కలెక్టర్ కార్యాలయాలు గుంటూరు నరసరావుపేట లో ఉంటూ ఉన్నాయి అమరావతి టెంపుల్ టౌన్ నుంచి నరసరావుపేటకు 70 కిలోమీటర్లు పైగా ప్రజలు రెవెన్యూ పనుల నిమిత్తం జిల్లా కార్యాలయాలకు ప్రయాణించాల్సి వస్తూ ఉన్నది భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నా అన్ని రాష్ట్రాల్లోని రాజధాని కేంద్రాల్లో జిల్లా కేంద్రాలు ఉన్నాయి పరిపాలన అంతా అక్కడ నుంచే జరుగుతూ ఉంటాయి కానీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిగా ఏర్పాటు అయి 11 సంవత్సరాలు పూర్తయినా గాని నేటికి రెవెన్యూ డివిజన్ లేకపోవడం విచారకరం అని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు తెలిపారు తక్షణం ప్రభుత్వం అమరావతిని రెవెన్యూ డివిజన్ గా, కొత్త జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రుల కమిటీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కి మీడియా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# జల జీవన్ పథకంలో పెండింగ్ పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి.... గార్లపాటి దాసు.





**గాయత్రి వార్తలు**

క్రోసూరు... క్రోసూరు ఎస్సీ కాలనీలో జలజీవన్ పథకం లో పెండింగ్ పైపులైను పనులు పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు “ప్రజాసేవ రత్న” గార్లపాటి దాసు అన్నారు. సోమవారం నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలో ఇన్చార్జి కలెక్టర్ సూరజ్ గనోరే ఐఏఎస్ కు వినతి పత్రం అందించి తెలిపిన విషయాలు గత ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించాలని 2023 నవంబర్ నెలలో పైపులైన్లు వేసి ప్రతి ఇంటికి టాప్ లు బిగించే క్రమంలో సీసీ రోడ్లను మధ్యలో పగలగొట్టి కొన్ని బజారులలో పైప్ లైన్ మరియు టాపులు బిగించినారు. క్రోసూరు ఎస్సీ కాలనీలో గుడేటి పెద్ద ప్రకాశం ఇంటి వద్ద నుండి కోట ఉదయ్ కిరణ్ ఇంటి వరకు సీసీ రోడ్డు పగల కొట్టి పనులు పూర్తి చేయలేదన్నారు. 20 24 నవంబర్ 28న అప్పటి జిల్లా కలెక్టర్ శివ శంకర్ కు వినతి పత్రం ఇవ్వగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎన్ని రోజులలో పనులు పూర్తి చేస్తారని అడగగా నెల రోజులలో పూర్తి చేస్తామని సమాధానం చెప్పినారు. అయినను పూర్తి చేయలేదు మరల 2025 మార్చి 24న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో క్రోసూరు తహసిల్దార్ వెంకట నాగరాజుకు అర్జీ ఇవ్వగా జలజీవన్ పెండింగ్ పనులు పూర్తి చేయించాలని వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని పిలిచి వీలైనంత త్వరగా పెండింగ్ పని పూర్తి చేయాలన్నారు. కానీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్పటినుండి ఇప్పటివరకు పని పూర్తి చేయలేదనీ ఒక్క క్రోసురే కాకుండా జిల్లాలో కొన్నిచోట్ల జలజీవన్ పథకంలో పైపులైను మరియు టాపులు పెండింగ్ పనులు చేయాల్సి ఉన్నాయని కలెక్టర్కు చెప్పగా కలెక్టర్ సూరజ్ గనోరే ఆర్డబ్ల్యూఎస్ వారిచే వీలైనంత త్వరగా పైపులైను మరియు ట్యాపులు పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానని అన్నారు



పల్నాడు జిల్లా సత్తెనపల్లి లో మంగళవారం క్రైమ్ కౌంటర్ దిన పత్రిక రాష్ట్ర కార్యాలయం ప్రారంభించిన సత్తెనపల్లి డిఎస్పీ మేదరమెట్ల హనుమంతరావు. పట్టణ సీఐ ఎన్.మల్లికార్జునరావు, క్రైమ్ కౌంటర్ పత్రిక సీఈఓ కె. వరప్రసాద్, పాత్రికేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పాత్రికేయులు, న్యాయవాది, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్.

# దళితుల భూములకు న్యాయం చేయాలి

- సీపీఎం నేతృత్వంలో ఎర్రజెండాలతో ఆందోళన



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ రంజిత్**

శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని జింగిలిపాలెం దళితులకు భూములు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో దళితులతో కలిసి ప్రభుత్వ భూమిలో ఎర్ర జెండాలు నాటారు. నారాయణపురం రెవెన్యూ, సర్వే నంబర్ 465లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని గత పదిహేనేళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్నారని పుల్లయ్య తెలిపారు. అయితే సాగు పట్టాలివ్వడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. ఇదిలా ఉంటే దళితులకు తెలియకుండా రెవెన్యూ అధికారులు కొందరు స్థానికేతరులకు పట్టాలిచ్చినట్లుగా తెలిసిందన్నారు. రెవెన్యూ అధికారులకు స్థానికేతరులపై ఉన్న ప్రేమ సాగుదారులపై ఎందుకు లేకుండా పోయిందని ప్రశ్నించారు. స్థానికేతరులకు ఇచ్చిన పట్టాలను తక్షణమే రద్దు చేసి స్థానిక దళితులకు భూమి పంచకుంటే భూ పోరాటం తప్పదని హెచ్చరించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, స్థానికులు ఈశ్వర్, మోహన్ కృష్ణ, శంకరయ్య, హరీష్, వెంకట్రామయ్య, భారతి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ కరీంను ఘనంగా సన్మానించిన జానీ భాషా కుటుంబం



**శ్రీకాళహస్తి, గాయత్రీ వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

హిందూస్తాన్ సిమెంట్స్ అధినేత, మాజీ కౌన్సిలర్ జానీ భాషా కుమారులు షేక్ ఇలియాజ్ బాబు, రఫీ, అబ్దుల్ హమీద్‌లు టౌన్ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ కరీంను మంగళవారం ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతంలో ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ శాలువాతో ఘన సత్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ డి.వి. నారాయణ, జిలానీ బాషా, బషీర్, అస్మద్, సాజిద్, ముజీబ్, చాంద్ భాయ్, గగన్, ఆరిఫ్, జాకీర్, రహీమ్, అర్షద్, పాండు, రాము, వరుణ్, కృష్ణ, అడ్వకేట్ ప్రభాకర్, అబ్దుల్, లైటింగ్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ కోసం రూ.14 వేల కోట్లు సిద్ధం: మంత్రి నాదెండ్ల



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రాపురం, పొలమూరు ఆర్ఎస్‌కే కేంద్రాలను ఆయన సందర్శించారు. ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం కనీస మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. గతేడాది కన్నా రూ.72 అధికంగా చెల్లిస్తుందన్నారు. రైతు కుటుంబానికి ఆదాయం బాగుండాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం రూ.14 వేల కోట్లు సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

# కసుమూరు కొండపై.. అనకొండలు



**గాయత్రి వార్తలు**

అక్రమార్కుల బరితెగింపుతో వెంకటాచలం మండలంలో ఎంతో ప్రాచుర్యం కలిగిన కసుమూరు కొండ కనుమరుగవుతోంది. అలాగే వదిలేస్తే భవిష్యత్తులో ఆ అనకొండలు కొండనే మాయం చేస్తాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్తాన్‌వలీ బాబా తాను జీవించిన రోజుల్లో కసుమూరు కొండపైనే ఉండేవారని స్థానికులు చెబుతుంటారు. ఆ క్రమంలో దీన్ని దేవుడి కొండగానూ పిలుస్తారు. ఇంతటి కీలకమైన ఈ ప్రాంతం ఆక్రమణదారుల చెరలో చిక్కి కుంచించుకుపోతోంది. ఇప్పటికే కొండ చుట్టూ.. చెరువు పక్కన పెద్దఎత్తున ఆక్రమించేశారు. వాటి చుట్టూ పట్టా పొలాలు మాదిరిగా కంచె ఏర్పాటు చేయడంతో పాటు కొందరు సాగును ప్రారంభించారు. మరికొందరు గడ్డి వాములకు వినియోగిస్తున్నారు. ఇంకొందరు ఏకంగా క్రయ విక్రయాలు సాగిస్తున్నారు. ఇలా సుమారు వంద ఎకరాలకుపైగానే కబ్జాకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు.

### రాత్రికి రాత్రే యంత్రాలతో చదును

ఇప్పటికే కొండ విస్తీర్ణం సగానికిపైగా తగ్గిపోయింది. ఇప్పటి వరకు తూర్పు, దక్షిణం, ఉత్తరం వైపుల్లో ఈ వ్యవహారాలు సాగగా.. పది రోజులుగా పడమర వైపు ఆక్రమణలకు తెరలేపారు. రాత్రివేళల్లో యంత్రాలు పెట్టి చదును చేసి.. హద్దులు వేస్తున్నారు. ఇప్పటికే ఇక్కడ సుమారు పది ఎకరాలకు పైగా కబ్జా చేయగా.. ఒకరిని చూసి ఒకరన్నట్లు వాటిని కొనసాగిస్తున్నారు.

### తెల్లరాయి, గ్రావెల్‌పై కన్ను

ఆక్రమణలతో పాటు కొందరు తెల్లరాయి, గ్రావెల్ రూపంలో కొల్లగొడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలోనే తిప్పను ధ్వంసం చేశారు. అప్పట్లో అధికారులకు ఫిర్యాదు చేసినా.. ఫలితం లేకపోయింది. ఇప్పుడు కూడా తరచూ అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలన్నింటికీ అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

దీనిపై వెంకటాచలం తహసీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ.. కసుమూరు కొండపై ఆక్రమణల విషయం నా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి.. ఆక్రమణలు జరిగి ఉంటే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పుడితే ఇంత.. చనిపోతే కొంత!



ఆసుపత్రిలో బిడ్డ పుడితే ఓ రేటు.. రోగి చనిపోయినా మరో ధర.. ఇవ్వకపోతే తిప్పలే.. ఇదీ కాకినాడ జీజీహెచ్‌లో సిబ్బంది తీరు.. ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు, మధ్యతరగతి వారే ఎక్కువగా వస్తుంటారు. ఇక్కడ చేయి తడపనిదే ఏ పనీ చేయడం లేదని పలువురు వాపోతున్నారు. రోగులు, వారి బంధువుల పట్ల సిబ్బంది ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ రోగిని అత్యవసర విభాగం నుంచి వార్డు, స్కానింగ్, ఎక్స్‌రే తదితర పరీక్షల నిమిత్తం తరలించడానికీ డబ్బులు వసూలు చేయడం అలవాటుగా మారింది. పలువురు స్వచ్ఛందంగా ఇస్తుండగా, మరికొంతమందిని డిమాండ్ చేసి మరీ తీసుకుంటున్నారు. ఫిర్యాదులిస్తే తూతూ మంత్రంగా చర్యలు చేడుతున్నారు తప్ప పూర్తిస్థాయిలో లంచం మహమ్మారిని రూపుమాపే చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారు. సిబ్బంది వసూళ్లపై సైతం విచారణ చేపడతామని ఇటీవల గర్భిణి మృతి చెందిన ఘటనపై విచారణకు వచ్చిన డీఎంఈ చెప్పడం గమనార్హం.

### అన్నింటికీ డబ్బే..

‘బిడ్డను శుభ్రం చేయాలన్నా డబ్బే.. రూమ్‌లోకి తీసుకెళ్లాలన్నా డబ్బే.. పేదవాళ్లం ఎలా ఇచ్చుకోగలం’ అంటూ ఇటీవల జీజీహెచ్‌లో మృతిచెందిన తాళ్లరేవు మండల వాసి గర్భిణి మల్లీశ్వరి బంధువులు మండిపడ్డారు. తమ మనవరాలికి ఇక్కడే పురుడు పోశామని, రూ.3 వేలు ఇస్తే తప్ప బిడ్డను అప్పగించలేదన్నారు. ఇప్పుడు ఏకంగా మల్లీశ్వరినే పొట్టన పెట్టుకున్నారంటూ రోదించారు. ఆసుపత్రిలో చేర్చే ముందు ఆమెకు పడని ఇంజక్షన్ల చీటీని అందించినా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిండు గర్భిణిని చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అన్యాయం ఇంకొకరికి జరగకూడదని, న్యాయం చేయాలంటూ సోమవారం బైటాయించారు. ఆడపిల్ల పుడితే ఒక రేటు, మగ పిల్లవాడికి ఒక రేటు పెడుతున్నారు. రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకూ ఇవ్వాల్సిందే. మా వద్ద ఇంతే ఉందని ఇస్తే తీసుకోరు.. అడిగినంతా ఇస్తేనే సేవలందిస్తారు. ఈ ఏడాది ఓ మహిళకు కు.ని.శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ థియేటర్‌లో విధులు నిర్వహించే ముగ్గురు సిబ్బంది శస్త్రచికిత్సకు ముందు రూ.1200 డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరువాత ఇస్తామని చెప్పినా వినలేదు. దీనిపై బాధితురాలి కుటుంబసభ్యులు ఆసుపత్రి అధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం నిజమని తేలడంతో సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు.గతేడాది కాకినాడ గ్రామీణ మండలం పనసపాడుకి చెందిన వృద్ధురాలి చేయి విరగడంతో ఆసుపత్రిలో చేరింది. మధుమేహం కారణంగా ఆమె కాలును సైతం తొలగించారు. అనంతరం ఆమె చికిత్సపొందుతూ మృతిచెందింది. ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి ఎంఎన్‌వోలు, బాడీబాయ్‌లు రూ.1900 తీసుకున్నారు. దీనిపై బాధితులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.



# నాది కాదు.. బ్లాక్ చేయండి

సైబర్ నేరాలు, డేటా చోరీలు ఇంటర్నెట్ వినియోగదారులను వణికిస్తున్నాయి. కొంతమంది నకిలీ సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి, వారి పేరుతో సన్నిహితులు, స్నేహితుల వద్ద భారీగా డబ్బు దండుకున్నారు. డిజిటల్ అరెస్ట్ అంటూ అమాయకులను బెదిరించి కోట్ల రూపాయలను దండుకున్నారు సైబర్ నేరగాళ్లు. మరోవైపు సోషల్ నకిలీ ఐడీలు, నకిలీ ఖాతాలతో వారి ఫాలోయర్లను దారుణంగా మోసగిస్తున్నారు మరి కొంతమంది. దీనికి సంబంధించిన నటి రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియా పోస్ట్ వైరల్‌గా మారింది. తన వాట్సాప్ నంబరు అంటూ నకిలీ నెంబరుతో చాట్ చేస్తున్నారని స్పందించ వద్ద అంటూ హీరోయిన్ రకుల్ ఎక్స్‌లో ఒక ట్వీట్ చేసింది. "హాయ్ గైస్... ఎవరో వాట్సాప్‌లో నాపేరుతో జనంతో చాట్ చేస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది. దయచేసి ఇది నా నంబర్ కాదని గమనించండి . వారితో మాట్లాడకండి దయచేసి బ్లాక్ చేయండి'' అనేది ఈ ట్వీట్ సారాంశం.



# పూరీసేతుపతి పూర్తి

'పూరీసేతుపతి' సినిమా షూటింగ్ పూర్తయింది. విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పూరీసేతుపతి' (వర్కింగ్ టైటిల్). ఈ చిత్రంలో సంయుక్త, టబు, విజయ్ కుమార్ ప్రధానపాత్రల్లో నటించారు. ఛార్మీ కౌర్ సమర్పణలో పూరి జగన్నాథ్, జేబీ నారాయణరావు కొండ్రోల్లా నిర్మించారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించారు. "త్వరలోనే టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తాం. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తాం" అని యూనిట్ పేర్కొంది.

# వీరిద్దరి కాంబో సూపర్ హిట్.. అజిత్ కుమార్ గ్రీన్ సిగ్నల్!



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ ఈ ఏడాది విదాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో అభిమానులను అలరించాడు. వీటిలో అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో వచ్చిన గుడ్ బ్యాడ్ అగ్లీ సూపర్ హిట్‌గా నిలిచింది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో అజిత్ మరోసారి ఆయనతో జతకట్టనున్నారు. ఈ విషయాన్ని డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ వెల్లడించారు. చెన్నైలో ఓ ఈవెంట్‌కు హాజరైన దర్శకుడు అధిక్ రవిచంద్రన్ ఈ గుడ్ న్యూస్ పంచుకున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయ్యాయని వెల్లడించారు. మేము ఇప్పుడు లొకేషన్స్ ఖరారు చేస్తున్నామని.. ఫిబ్రవరి చివరి నాటికి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీంతో వీరిద్దరి కాంబోలో మరో చిత్రం రానుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు ప్రకటించే అవకాశముంది. కాగా.. అజిత్ కుమార్ ఈ ఏడాది సినిమాలతో పాటు కార్ రేసింగ్‌లోనూ దూసుకెళ్తున్నారు. ఇటీవలే ఇటలీకి చెందిన మోటార్‌స్పోర్ట్స్ గ్రూప్ నుంచి 'జెంటిల్‌మన్ డ్రైవర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డును గెలుచుకున్నారు. ఈ విషయాన్ని తన అభిమానులతో పంచుకున్నారు. ఈ ఏడాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ప్రశంసలు అందుకుంది.



# ఐ బొమ్మ క్లోజ్ కావడం మాకు కలిసొచ్చింది

### ::: 'బన్నీ' వాసు, వంశీ నందిపాటి

అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన చిత్రం 'రాజు వెడ్స్ రాంబాయి'. ఈటీవీ విన్ ప్రొడక్షన్స్‌పై సాయిలు కంపాటి దర్శకత్వంలో డా. నాగేశ్వర రావు పూజారి సమర్పణలో వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదలైంది. నిర్మాతలు బన్నీ వాసు, వంశీ నందిపాటి ఈ సినిమాను విడుదల చేశారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో 'బన్నీ' వాసు మాట్లాడుతూ%-% "రాజు వెడ్స్ రాంబాయి' పెద్ద విజయాన్ని సాధిస్తోంది. ఇప్పటిదాకా రూ. 7.28 కోట్ల రూపాయల వసూళ్లు రాగా, కేవలం నైజాం నుంచే రూ. 5 కోట్ల 2లక్షలు వసూలయ్యాయి. ఏపీలో మొదటి రెండు రోజులు వసూళ్లు కాస్త తక్కువగా ఉన్నప్పటికీ మూడో రోజు నుంచి పుంజుకున్నాయి. ఐ%-%బొమ్మ క్లోజ్ కావడం వల్ల మా సినిమా కలెక్షన్స్ పెరిగాయి. అలాగే టికెట్ ధర రూ. 99 పెట్టడం మాకు ప్లస్ అయ్యింది. ఈ రేటుకు మొదట్లో కొంతమంది ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ ఒప్పుకోలేదు. కానీ ఇప్పుడు 70 శాతం మంది ఈ రేటుకు అంగీకారానికి వచ్చారు" అని చెప్పారు. వంశీ నందిపాటి మాట్లాడుతూ%-% "రాజు వెడ్స్ రాంబాయి' చూస్తూ అమ్మాయిలు ఎమోషనల్‌ఈఅవుతున్నారు. మా పెట్టుబడికి నాలుగు రెట్ల లాభాన్నిస్తుందని ఆశిస్తున్నాం. ఐ%-%బొమ్మలో పైరసీ మూవీస్‌ని ఎక్కువగా బీ, సీ సెంటర్స్ వాళ్లే చూస్తారు. ఇప్పుడా సైట్ క్లోజ్ కావడం వల్ల వాళ్లు థియేటర్స్‌కు రావడం పెరిగింది. టికెట్ రేట్ రూ.99 గా ఫిక్స్ చేసుకోకుంటే సింగిల్ స్క్రీన్స్ క్లోజ్ చేసుకోవాల్సిందే.. పరిస్థితులు అలా మారాయి'' అన్నారు.

# డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా పతంగ్ సినిమా విడుదల



న్యూ టాలెంట్‌ను ఎంకరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుండే సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, ప్రముఖ నిర్మాత డి.సురేష్ బాబు తాజాగా 'పతంగ్' చిత్ర టీమ్‌తో చేతులు కలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రంను ప్రత్యేక్షంగా వీక్షించి, చిత్ర టీమ్‌ను ప్రశంసించిన ఆయన 'పతంగ్' చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తన సమర్పణలో చిత్రాన్ని విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. పతంగుల పోటీతో రాబోతున్న ఈ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు.ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, డి.సురేష్ బాబు సమర్పణలో ఈ చిత్రం డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ ' మా చిత్రానికి ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్, అభిరుచి గల నిర్మాత డి.సురేష్‌బాబు సమర్పణలో రిలీజ్ కానుండటం ఆనందంగా ఉంది. ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఎంతో కలర్‌ఫుల్‌గా ఉండే ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు. పాట వింటూంటే అందరిలో పాజిటివ్ వైబ్స్ కలుగుతాయి. సినిమా చూస్తున్నంత సేపు ఆ పంతగుల పోటీ మీలో ఉత్సుకతను కలిగిస్తుంది. తప్పకుండా మా పతంగ్ చిత్రం అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం వుంది. కొత్త కంటెంట్‌ను ఆదరించే తెలుగు ప్రేక్షకులు మా ప్రయత్నాన్ని తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం వుంది. డిసెంబరు 25న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు



# క్షమాపణలు చెప్పిన మారుతి

సినిమా అద్భుతంగా ఉంటుందని చెప్పిన మారుతి.. పండక్కి ప్రభాస్ అభిమానులు కాలర్ ఎగరేసుకుంటారు అని నేను చెప్పలేను. ఎందుకంటే ప్రభాస్ కటౌట్‌కు అవన్నీ చిన్నమాటలైపోతాయి అన్నాడు. ఈ కామెంట్స్‌పై జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు హర్టయ్యారు. ఎందుకంటే ఇటీవలే తారక్ వార్ 2 రిలీజ్ సమయంలో తన రెండు కాలర్స్ పైకి ఎగరేసి చూపించారు. ఇప్పుడు మారుతి.. ప్రభాస్ కటౌట్‌కి కాలర్ ఎగరేయడం చిన్న విషయం అనడంతో తారక్ ఫ్యాన్స్ అతడిని ట్రోల్ చేయడం మొదలుపెట్టారు. దీంతో మారుతి సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు చెప్పాడు. ఎన్టీఆర్ అభిమానులందర్నీ క్షమించమని కోరుతూ ట్వీట్ చేశాడు.

### నా ఉద్దేశం అది కాదు

ముందుగా అభిమానులకు క్షమాపణలు. నేను ఎవరినీ కించపరిచే ఉద్దేశంతో ఆ కామెంట్స్ చేయలేదు. నేనేదో ఫ్లోలో మాట్లాడాను. దాన్ని మీరు తప్పుగా అర్థం చేసుకున్నారు. నాకు ఎన్టీఆర్‌గారంటే ఎనలేని గౌరవం. నేను ఆయన గురించి తప్పుగా మాట్లాడలేదు. అది మీరందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను అని మారుతి రాసుకొచ్చాడు.